# మాచిరాజు కామేశ్వరరావు

సాయంత్రం ఐదింటికి బ్యాంకు లోంచి ఇవతలకి వచ్చిన అపురూప మెట్లమీద ఆమెను చూసి ఆశ్చర్యపోయింది!

పలకరింపుగా నవ్వింది ఆమె. "మీతో ఓ ముఖ్యమైన విషయం మాట్లాడాలని వచ్చాను!"

"ఇంటికి వెళ్ళిపోదాం పదండి!" టైం చూసుకుంటూ అంది అపూరూప "వద్దు... మీతో పర్సనల్‌గా మాట్లాడాలి. ఇంటి కొద్దు!"

అపురూప ఆలోచనలో పడింది!

పొద్దున్న డైనింగ్ టేబుల్ దగ్గిర తల్లి అన్నమాటలు గుర్తుకు వచ్చాయి. "పర్మిషన్ తీసుకుని ఐదున్నరకల్లా ఇంటికొచ్చేయి. రేపటికి సెలవు చీటీ ఇవ్వడం మర్చిపోకు! రేపే వాళ్ళు తాంబూలాలకి వస్తుంట! సాయంత్రం బజారు పని ఉంది!"

"అమ్మ త్వరగా వచ్చేయమంది!" మొహమాటంగా అంది.

"ఓ పావుగంటలో వెళ్ళి పోవచ్చు! మీ క్షేమంకోరి అంత దూరం నుంచి పనిగట్టుకు వచ్చాను!" ఆమె గొంతులో అభ్యర్థన!

అపురూప ఇందిరా పార్కుకి ఆటో మాట్లాడింది!

ఆటోలో ఆమె మౌనంగా చేతిగోళ్ళు చూసుకుంటూ కూర్చుంది.

వారం క్రితం పెళ్ళి చూపుల్లో ఆమెను చూసింది అపురూప. పెళ్ళి కొడుకు సుధాకర్, అతని అన్నా, వదిన, తల్లీ, తండ్రీ అపురూపను చూసుకోడానికి వచ్చారు. పళ్ళెంలో పువ్వులు, పళ్ళూ ఆమే సర్దింది!

ఆమె ఆలోచన కనిపెట్టిన దానిలా "నా పేరు కమల. సుధాకర్ వదినని!" అంది కమల.

"తెలుసు... ఆరోజు చూశాను కదా! కొద్దిగా సిగ్గు పడింది అపురూప.

"మనిషిని చూశారుగానీ పేరు కమల అని తెలియదుగా!" నవ్వింది.

ఆటో ఇందిరా పార్కు ముందు ఆగింది.

బలవంతంగా బిల్లు తనే ఇచ్చేసింది అపురూప.

ఇద్దరూ పార్కు లోపలి కంటూ నడుచుకు వెళ్ళి, ఒక పెడగా గడ్డిలో కూర్చున్నారు.

"ఇప్పుడు చెప్పండి... చెప్పాలనుకున్నది!" గడ్డి తుంచుతూ అంది అపురూప.

"సుధాకర్ మీకు నచ్చాడా?" సూటిగా అడిగింది ఆమె.

చప్పున ఏ జవాబూ చెప్పలేక పోయింది అపురూప.

"సిగ్గు పడకండి!"

"నచ్చక పోడానికి ఆయనలో ఏం లోపం ఉంది? సెంట్రల్ గవర్నమెంట్ జాబ్ ఉంది... మంచి పర్సనాలిటీ ఉంది... పైగా కట్నం వద్దనే సంస్కారం ఉంది. అందుకు ఏమాత్రం అడ్డు చెప్పని తల్లిదండ్రులున్నారు!" ఊపిరి పీల్చుకోడానికన్నట్లుగా ఆగింది అపురూప.


"ఊఁ! ఆగిపోయారేం? చెప్పండి! ఇంకా ఎన్ని ప్లస్ పాయింట్లు కనిపించాయి ఆ అరగంటలో?" కమల గొంతులో వ్యంగ్యం.

అపురూపకి ఆ వ్యంగ్యం అర్థంఅయిపోయింది.

"ఇంతకీ ఏదో చెబుతానని ఇక్కడికి తీసుకువచ్చి నాచేత ఏదో ఏదో వాగిస్తున్నారు!" ఇక ఆ విషయాన్ని పొడిగించడం ఇష్టం లేనట్లుగా ఆగిపోయింది.

"మీరు చాలా అదృష్టవంతులు! పెళ్ళికి ముందు ఆ కుటుంబం గురించి హెచ్చరించడానికి నా కెవరూ లేకపోయారు!" భారంగా ధ్వనించింది కమల గొంతు.

"మీరంటున్నది నాకేమీ బోధ పడటం లేదు!



**ఉచితం**

ఆనందరావు ఆఫీసునుండి రాగానే ఎదురెళ్ళి చిన్న చెమ్మా చూపించి "బావుందాండి ఫ్రీగా ఇచ్చారు" అంది కాంతం. "ఫ్రీగానా బాగుందే, ఎవరిచ్చారేమిటీ...?"

"రెండు ప్లేటులు బిందెలుకొంటే, ఈ చెమ్మా ఉచితంగా ఇచ్చారు.

ఆర్. ధనంజయ, దేవునికడప

"బోధ పరచడానికి ఎంతో రిస్కు తీసుకుని వచ్చాను నేను... మరోసాటి ఆడది ఆ నరక కూపంలో అడుగు పెట్టకూడదని!"

అపురూప విభ్రాంతిగా ఆ మాటలు వింటోంది.

"చూసేవాళ్ళకి 'అబ్బో' అనిపించే ఆ ఆరడుగుల అందగాళ్ళిద్దరూ అమ్మకూచీలు! ఆ ఇంట్లో రాజ్యం చెలాయించేది ఆ రాక్షసి!" అత్తగారి మీద పట్టరాని కసి కనిపించింది ఆమె మాటల్లో.

"ఆవిడ అనుమతి లేకుండా కోడలుకి కొడుకు గదిలోకి వెళ్ళే అధికారం కూడా లేదు! కోడలంటే జీతభత్యాలు లేని కూలీ! అన్నిపనులూ కోడలు చేయాల్సిందే! ఇంట్లో వాళ్ళందరికీ కావలసినవన్నీ చేతి కందించే మిషను ఆ ఇంటి కోడలు! కోడలు పగలు మిగిలిన అన్నం రాత్రి, రాత్రి మిగిలింది పగలు తినాలి! పుట్టింటికి వెళ్ళకూడదు... పుట్టింటి వాళ్ళెవరూ ఆ ఇంటి గడప తొక్కకూడదు!" ఏదో జంట ఆ వైపు నుంచి మొగలిపొదల వైపు వెళుతూండటంతో తన ప్రసంగం కాస్సేపు ఆపింది కమల.

అపురూపకి కమల చెపుతూన్నది నమ్మశక్యంగా లేదు.

"అలా ఆశ్చర్యపోకండి! ఆ ఇంటిని గురించి చెప్పాలంటే గంటలుకాదు... రోజులు కూడా సరిపోవు... మీరేమో బొత్తిగా పది నిముషాలే టైం ఇచ్చారు!" కమల పెదాలమీద జీవం లేని నవ్వు.

"నేను మా అమ్మను చూసి ఎన్నేళ్ళయిందో తెలుసాండీ... మూడేళ్ళు!" కళ్ళల్లో ఏదో నలక పడినట్లుగా చీరకొంగుతో కళ్ళు తుడుచుకుంది.

అపురూప మనసు వికలం అయిపోయింది.

"మా పెళ్ళయి నాలుగేళ్ళయినా ఇంకా నాకు పిల్లలెందుకు లేరో తెలుసాండీ? మా ఆయనకి కూడా తెలియకుండా నాకు లూప్ వేయించింది మా అత్త!" కమల గొంతులో జీర.


"రాత్రి మొగుడితో ఏం మాట్లాడినా పగలు నిలదీస్తుంది అత్త! మరి కొడుకే ఆ విషయాలన్నీ తల్లికి చెబుతాడో... తల్లే తలుపు చాటునుంచి అన్నీ వింటుందో ఆ భగవంతుడికే తెలియాలి!"

"ఇన్ని అవమానాలూ, టెన్షన్లూ భరిస్తూ మీరింకా..."

"ఆగిపోయారేం? అడగండి... ఇంకా గబ్బిలంలా ఆ ఇంటినే పట్టుకుని ఎందుకు

# ఘటన

వ్రేలాడుతున్నావనేగా! అపురూపగారూ! అందరికి మీలా ఆర్థిక స్వాతంత్ర్యం అనే అదృష్టం ఉండదు. మావాన్న బడిపంతులు... ఇంకా ముగ్గురమ్మాయిల పెళ్ళిళ్ళు చేయాలాయన! నేనుకూడా ఆయనకి భారం కాదలచలేదు!''



''ఇంత కుళ్ళు లోపల దాచుకుని వాళ్ళు అంతగా నటించాల్సిన అవసరం ఏమిటి? కట్నం వద్దనీ ... పెళ్ళి సింపుల్‌గా చేయాలనీ...''

ఆమె మాటలకి అడ్డం పడుతూ ''తెలిసిన వాళ్ళెవ్వరూ ఆ ఇంటికి పిల్లను ఇవ్వరు! ముందు పెళ్ళంటూ అయిపోతే ఆ తరవాత పండగ బహుమతులకు పీడించ వచ్చు! ఆ ఇంట్లో గాడ్రెజ్ బీరువా, డబుల్ కాట్స్, డైనింగ్ టేబుల్, ఫ్రిజ్, పెళ్ళయిన ఏడాదిలో మా నాన్న తల తాకట్టు పెట్టి సమకూర్చినవే! స్కూటర్ కోరిక తీర్చలేక పోయినందుకే మూడేళ్ళుగా ఆ ఇంటికీ ఈ ఇంటికీ మధ్య రాకపోకలు లేవు. మిమ్మల్ని బంగారు బాతును బుట్టలో వేసినట్లుగా వేశారు! మీ చేత హౌసింగ్ లోన్ పెట్టించి ఆ ఇంట్లో ఓ వాటా మీకు అమ్మినట్లుగా వ్రాయించి లక్షా యాభైవేలు బ్యాంకులో వేసుకోవాలని కలలు కంటోంది మా అత్త'' అంది కమల కోపంగా.

అపురూప హృదయం కుత కుత లాడి పోతుంది.

''మీకు అందం ఉంది— బంగారంలాంటి ఉద్యోగం ఉంది... ఏ బ్యాంకు ఆఫీసరో కళ్ళకద్దుకుని మిమ్మల్ని చేసుకుంటాడు! మీరు మాత్రం ఆ నరకకూపం లోకి కాలు పెట్టకండి!''

''కానీ ఇంత దాకా వచ్చాక ఇప్పుడు ఎలా ఆపడం?'' ఆలోచనలో పడింది అపురూప.

''ఇంకా ఏమీ మించిపోలేదు. ఇప్పుడే తెగించి మీ బంగారు జీవితాన్ని కాపాడుకోండి! సుధాకర్‌కి మీరు నచ్చకపోతే నచ్చలేదని మొహం మీదే చెప్పేవాడు కదా! మీరూ అలాగే చెప్పండి! ఆరడుగుల పొడవుంటే మాత్రం అందంగా ఉన్నట్లేనా?'' అతని జీతం కూడా మీ జీతం కన్నా రెండు మూడొందలు తక్కువేట! అదికూడా మీకు అభ్యంతరం అని చెప్పండి!''

అపురూప ఆమె చెబుతూన్నది వింటూనే

◇◇

# పాప్ 'రాయబారి'




మన దేశస్థులలో పాశ్చాత్య పాప్, జాజ్ సంగీతాలలో పరిణతి చెందిన గాయని ఎవరు? షరాన్ ప్రభాకర్, లేదా ఉషా ఉతప్ పేరు చెబుతారా? కానేకాదు. ప్రపంచ ప్రఖ్యాత మ్యూజిక్ కంపెనీలకు 28 రికార్డులను అందించిన ఆషా. ఈమె స్వయంగా అపూర్వమైన 48 పాటలకు స్వరకల్పన చేసింది. పాశ్చాత్య దేశాలలో అసాధారణరీతిలో ప్రసిద్ధి పొందిన భారతీయ గాయని ఈమె ఒక్కతే!

ప్రసిద్ధ మ్యూజిక్ కంపెనీ సి.బి.ఎస్. ఇంటర్నేషనల్ ఒక అమెరికాయేతర గాయనిని తమ దేశంలో పరిచయం చేయదలచి నప్పుడు ఆశా ఆశాకిరణంలా కన్పించింది. ఆశాలో ప్రేమించే హృదయం నిండుగా ఉంది. వస్త్రాలంకరణలో సిద్ధహస్తురాలు. స్వతంత్ర భావాలు గల, పరిపూర్ణ వ్యక్తిత్వం గల యువతి. సంగీతరంగంలో 'మక్కా' అయిన అమెరికాలో తన సంగీత విద్వత్తుకు మరింత రాణింపు తేగలిగింది.

'సేవ్ ది చిల్డ్రన్ ఫండ్' వంటి ధార్మిక సంస్థల నిధులు ప్రోగువేత కార్యక్రమాలకే ప్రస్తుతం ఈమె పాడుతున్నది. "నేనిప్పటికీ భారతీయురాలిగానే గర్విస్తాను. ఇండియన్ పాస్‌పోర్ట్‌ను, భారతీయ పౌరసత్వాన్ని పదిల పరుచుకున్నాను. ఎన్నో ఏళ్ళుగా అమెరికాతో అనేకనేక ముఖ్యబంధాలను ఏర్పరచుకున్నా, భారత్‌తో అవినాభావ సంబంధం అలాగే ఉన్నది. మాతృదేశాభిమానం నాలో ఎల్లప్పుడూ సజీవంగా తొణికిసలాడుతుంటుంది" అని ఆశా ఉవాచ!

◇◇



### రహస్యం

"మీరు ఇల్లరికం అల్లుడు కావాలంటున్నారు కారణం?" కాంతమ్మని అడిగాడు పెళ్ళిళ్ళ పేరయ్య.

"మా ఆయనకి ఇంటి పనిలో సహాయంగా ఉండటానికి" అసలు రహస్యం చెప్పింది.

ఎస్. వేణుగోపాల్‌రావు, బరంపురం

ఆలో విస్తోంది.

"సాహసం చేసి ఆ ఇంటిగుట్టు రట్టు చేశాను. దయచేసి ఈ సంగతి చెప్పి నా జీవితాన్ని మరింత నరకం చేయవద్దు! నన్ను వారంపాటు పోషించే స్తోమత కూడా మా నాన్నకు లేదు! నాకా నరకమే శరణ్యం... తప్పితే చావు!" అపురూప రెండు చేతులూ పట్టుకుంది కమల.

ఆమె దీనావస్థకి కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి అపురూపకి. "ఛ.ఛ! మీరింతగా బతిమిలాడాలా? నా మేలుకోరి మీరింత శ్రమ తీసుకువచ్చి ఇదంతా చెప్పారు! మీ సహాయం జన్మలో మర్చిపోలేను. మనం ఇలా కలుసుకున్నట్లుగా మా అమ్మా, నాన్నలకి కూడా చెప్పనని ప్రమాణం చేస్తున్నాను... మీరు నిశ్చింతగా ఉండండి!" ఇక వెళదాం అన్నట్లుగా లేచింది అపురూప!

పార్కులో పల్చటి చీకటి తెరలు పరుచుకుంటున్నాయి. స్ట్రీట్ లైట్లు వెలిగాయి.

ఆటోలో తిరిగి వస్తున్నప్పుడు ఆర్.టి.సి. క్రాస్‌రోడ్స్ దగ్గిర దిగి పోయింది కమల! దిగేముందు మాట్లాడటానికి నోరు పెగలనట్లుగా ఆప్యాయంగా అపురూప చేయినొక్కి వది లేసింది.

"ఐదున్నర కల్లా రమ్మంటే ఇప్పుడా రావడం!" గుమ్మంలోనే కూతుర్ని నిలదీసింది అరుంధతి... "తెల్లారితే తాంబూలాలు!"

అపురూప ఏం మాట్లాడకుండా హేండ్‌బ్యాగ్ సోఫాలోకి విసిరేసి మొహం కడుక్కోడానికి బాత్‌రూమ్‌లోకెళ్ళి పోయింది.

కూతురు కోసం కాఫీ కలుపుకొచ్చింది అరుంధతి. డ్రెస్సింగ్ టేబుల్ దగ్గరుంది అపురూప.

"త్వరగా తెములు... పెళ్ళికొడుకు డ్రెస్ నువ్వే సెలక్టు చేద్దువుగాని!" కాఫీ గ్లాసు కూతురి చేతికి అందించింది.

అపురూప తాపీగా కాఫీ తాగి "నేను పెళ్ళి చేసుకోను! ఆ అబ్బాయి నాకు నచ్చలేదు... పైగా నాకంటే తక్కువ జీతగాడు!" అంటూ కాఫీ గ్లాసు వంటింటి సింకులో పడేసి వచ్చింది.

ఎలక్ట్రిక్ షాక్ కొట్టిన దానిలా ఆ మాటలకి అదిరి పడింది అరుంధతి... "ఏకేమయినా మతి పోయిందా? ఆడపిల్లకి అంత అహంకారం పనికి రాదు! బ్యాంకు ఉద్యోగం ఉందని గర్వమేమో! కాళ్ళ దగ్గిర కొచ్చిన బంగారం లాంటి సంబంధం! కాదనకు... నా మాట విను!" ఆఫీసు నుంచి జనార్దనం వచ్చేవరకూ శతవిధాలా కూతురికి నచ్చచెప్పాలని ప్రయత్నించింది అరుంధతి.

జనార్దనం ఆ విషయం తేలిగ్గా తీసుకున్నాడు. "పోనీలేద్దూ! మనకున్నది ఒక్కగా నొక్క బిడ్డ! దానికిష్టంలేని సంబంధం చేయడం దేనికి? భోజనం చేయగానే వాళ్ళకీ సంగతి చెప్పేస్తాను!" తొందరలోనే కూతురు వెళ్ళిపోతుందని బెంగపెట్టుకున్న ఆయనకి నెత్తిమీద నుంచి పెద్ద బరువు దించినట్లుగా ఉంది.

డైనింగ్ టేబుల్ దగ్గిర అరుంధతి సణుగుతూనే ఉంది..." బంగారం లాంటి సంబంధం... చేతులారా చెడగొట్టుకుంది... ఆ అబ్బాయికి ఏం తక్కువ?"

"చూడు అరూ! పెళ్ళి అనేది ఒక యోగం! కావాలనుకోవడం, వద్దనుకోవడం మనచేతుల్లో లేదు. ఇంతకీ ఘటన లేకపోతే మనం చేయగలిగేది ఏమీ లేదు!" వేదాంతంతో భార్య నోరు మూయించాడు జనార్దనం.

* * * *

ఆ రోజే కాకినాడలో వారం రోజుల ట్రైనింగ్ పూర్తి చేసుకుని గౌతమీ ఎక్స్‌ప్రెస్ ఎక్కింది అపురూప!


ఆ రోజు ట్రైన్ లేటు!

రాజమండ్రి వచ్చే సరికే పదిదాటి పోయింది!... అపురూపది పై బెర్త్!

రెండు చక్కెర కేళీ అరటిపళ్ళు తినేసి పై బెర్తు మీద కెక్కి పడుకుంది.

రాజమండ్రిలో పెళ్ళివారు కాబోలు... పాతిక మంది గోలగా కబుర్లు చెప్పుకుంటూ ఆ కంపార్ట్‌మెంట్‌లోకి ఎక్కారు!

అపురూప క్రింద బెర్తుల్లో ఎదురు బెర్తుల్లో కూడా పెళ్ళివారి తాలూకు ఆడవాళ్ళే కబుర్లు



### నేను పుట్టలేదు

మాస్టారు: "చరిత్రలో అసలు మార్కులు రావేం?"

విద్యార్థి: "మీరెప్పుడూ నేను పుట్టకముందు జరిగిన సంఘటనలే అడిగారు నాకెలా తెలుస్తాయి.

ప్రవీణా, హైదరాబాద్

చెప్పుకుంటూ పడుకున్నారు.

"మొత్తానికి మీ అమ్మాయికి మంచి సంబంధం వచ్చింది పిన్నీ! పిల్లాడు ఎంత బావున్నాడో!" అపురూప క్రింద బెర్తు ఆవిడ అంటోంది.

"మీ అమ్మాయి పెళ్ళి చేసిన పుణ్యం అంతా కమలదే!" పెళ్ళి కూతురి తల్లి కాబోలు.

"మీ మరిది ఎంప్లాయిడ్ గర్ల్‌ని తప్ప చేసుకో నన్నాడు కదే!" పక్క బెర్త్‌లో అమ్మాయి అనుమానం.

కమల నవ్వింది.

"నేనూ, రజనీ చిన్నప్పటి నుంచీ కలిసి పెరిగాం! ఒకే ఇంటికోడళ్ళుగా వెళ్ళాలని కాలేజీ రోజుల్లోనే కలలుగన్నాం! అదృష్టవశాత్తు నాకు మంచి సంబంధం కుదిరింది. కోడలిని కూతురిలా చూసుకునే అత్తమామలు! సంస్కారవంతులైన పిల్లలు! అయితే మా మరిది ఉద్యోగస్తురాలినే చేసుకుంటానని పంతం పట్టుకు కూర్చున్నాడు. నేను రజనినే ఆ ఇంటి కోడల్ని చేయాలని శపథం పట్టాను. రజనికి ఉద్యోగం లేదు.

ఆమె మాటలకి అడ్డు తగిలా రెవరో.

"అతనికి ఉద్యోగస్తురాలి సంబంధం రాలేదా?"

"రాకేం? వచ్చింది ఆమె తనకి సుధాకర్ నచ్చలేదని, తనకంటే జీతం తక్కువ వాడని పెళ్ళికి ఒప్పుకోలేదు! దాంతో మా మరిదికి జ్ఞానోదయం అయి రజనితో పెళ్ళికి ఒప్పుకున్నాడు. మా చిన్నప్పటి కల నిజమై మేమిద్దరం ఒకే ఇంటి కోడళ్ళమయ్యాం!" గొప్పగా చెబుతోంది కమల.

చాచిపెట్టి కమల దవడ బద్దలు కొట్టాలని పించింది అపురూపకి! ఆరోజు ఎంతో దీనంగా, కళ్ళనీళ్ళతో ఎంత పెద్ద కట్టు కథ అల్లింది!

అపురూపకి ఆపుకోవాలని ఎంత ప్రయత్నించినా దుఃఖం పొంగుకు వచ్చింది! తనవెవరో చీట్ చేసినట్లు, అన్యాయంగా తనకు దక్కాల్సిన పెన్నిధిని దూరం చేసినట్లు, నలు గురిలో ఉత్త పుణ్యానికి తనని అహంకారిగా నిలబెట్టినట్లు... కలగాపులగ భావనలు!

ఇంతకీ కమల వేయి అబద్ధాలు చెప్పి ఒకపెళ్ళి చేసినట్లా, చెడగొట్టినట్లా?

ఆమె ప్రమేయం లేకుండానే తలదిండు తడిసి పోతోంది!

"పెళ్ళి అనేది ఒక యోగం! కావాలనుకోవడం, వద్దనుకోవడం మన చేతుల్లో లేదు! ఇంతకీ ఘటన లేకపోతే మనంచేయగలిగేది ఏమీ లేదు!" తండ్రి అన్నమాటలు గుర్తుకు వచ్చి మండుతున్న ఆమె గుండెలు ఊరట చెందుతున్నాయి.

అటువంటి బాధలనూ, భావాలను అతీతంగా చీకట్లో రైలు తన గమ్యం వైపు పరుగులు తీస్తోంది!

○

# కోడిగుడ్డు 'తింటే' కోటి లాభాలు

కోడిగ్రుడ్డు వాడకం వలన కలిగే ఉపయోగాలను క్రితం సంచికలో తెలుసుకోవడం జరిగింది. అన్ని పోషక పదార్థాలను తనలో నిక్షిప్తం చేసుకున్న గ్రుడ్డును తీసుకునేముందు అది తాజాదా, కాదా అని గుర్తించి ఆ తర్వాతనే తీసుకోవల్సి ఉంటుంది.



కోడిగ్రుడ్డు తాజాది కానట్లయితే దాని వాడకం నిలిపివేయాలి. ఎట్టి పరిస్థితుల్లో తాజాది కాని గ్రుడ్డును తీసుకోరాదు. దానిని తీసుకోవడం వలన శరీరంపై విషప్రభావం చూపే అవకాశం మెండుగా ఉంటుంది. దీని విషయంలో తీసుకోవల్సిన జాగ్రత్తలు గమనిద్దాం.

* కోడిగ్రుడ్డును కొనేటప్పుడు షాపులో ఎండతగిలే ప్రదేశంలో ఉన్నవాటిని కొనకూడదు. ఎండవేడి తగలడం వలన కోడిగ్రుడ్డు త్వరగా చెడిపోతుంది.
* కోడిగ్రుడ్డు తాజాదా? పాడయినదా అన్న విషయం తెలుసుకోవాలంటే దానిని నీళ్ళల్లో వేయాలి. గ్రుడ్డు తేలినా లేక నిలువుగా నిలబడ్డా అది పాడయిపోయిన గుర్తు. అడ్డంగా నీటి అడుగుకు చేరినట్లయితే అది తాజాదిగా గుర్తించి వాడాలి.
* కోడిగ్రుడ్డు పెంకు బ్యాక్టీరియాను లోనికి పోనివ్వదు. అది ఒక రక్షణ కవచం వలే పనిచేస్తుంది. గ్రుడ్లను కడగకుండా ఉంటే అవి నిలువ ఉంటాయి. గ్రుడ్లమీద ఉండే పొర కరగకపోవడం వలన, ఆ పొర అలాగే ఉండి సూక్ష్మజీవులు గ్రుడ్డులోనికి ప్రవేశించకుండా నిరోధించి వాసన రాకుండా చేస్తుంది.
* ఫ్రిజ్‌లో కోడిగ్రుడ్లను పెట్టేప్పుడు సన్నటిభాగం కిందకి, వెడల్పుభాగం పైకి వచ్చేటట్లు పెడితే లోపలి పచ్చసొన పగిలిపోకుండా విడిగా ఉంటుంది.
* ఫ్రిజ్ లేకపోయిన కోడిగ్రుడ్లు సొనని నీళ్ళల్లో ఉంచి చల్లటి ప్రదేశంలో ఉంచితే ఒకటి రెండు రోజులు దాకా పాడవకుండా ఉంటాయి.
* గ్రుడ్లు తేమని కోల్పోకుండా ఉండడానికి వీటిని చల్లటి ప్రదేశంలో ఉంచాలి.
* ఘాటైన వాసనగల చేపలు, ఉల్లిపాయలు వంటి ఆహార పదార్థాల ప్రక్కన కోడిగ్రుడ్లను పెట్టకూడదు. షెల్‌కున్న సూక్ష్మ రంధ్రాల్లోంచి ఆ వాసన లోపలికి వెళ్ళే అవకాశం ఉంది.
* గ్రుడ్డును ఉడికించే ముందు షెల్ పైన నిమ్మరసం రాస్తే ఉడుకుతుండగా గ్రుడ్డు పగలదు.
* ఉడకబెట్టిన గ్రుడ్డును కోయడానికి కత్తికి బదులుగా ట్వయిన్ దారాన్ని ఉపయోగిస్తే నైస్‌గా తెగుతుంది.
* గ్రుడ్డు ఉడకబెట్టబోయేముందు సూదితో లావుగా ఉన్నవైపు చిన్నబెజ్జం చేస్తే పెంకు పగిలి సొన కారదు.
* కోడిగ్రుడ్లు బాయిల్ చేయాలంటే చల్లటి నీళ్ళల్లో వాటిని వేయకూడదు. ముందు కాస్త మరిగిన తర్వాత 10 నిమిషాల సేపు గ్రుడ్డును ఉడకబెడితే సరిపోతుంది. తక్కువ మంటలో ఎక్కువసేపు బాయిల్ చేస్తే గ్రుడ్డు రుచికరంగా ఉంటుంది. బాయిల్ చేసేటప్పుడు నీటిలో కాస్త ఉప్పువేస్తే పెంకు త్వరగా వస్తుంది. గ్రుడ్డు నీటిలో ఉడుకుతున్నప్పుడు దానిని కదుపుతూ ఉండాలి. అప్పుడు పచ్చసొన బాగా ఉడుకుతుంది.
* కోడిగ్రుడ్డు వాడకంలో పై జాగ్రత్తలు తీసుకుంటే కోడిగ్రుడ్డు పాడవకుండా రుచికరంగా ఉంటుంది.

"స్ట్రీట్ కాట్"